ఇప్పుడు అమ్మన్న గారు పెద్దదైపోయింది. తొంభైఏళ్ళు నిండిపోయాయి.

రామారావు ఏదో చిన్న ఉద్యోగం చేస్తున్నాడు. అమ్మన్న గారు వీధి అరుగు మీద చుప్పద్దాల కళ్ళజోడు పెట్టుకుని కళ్ళుమూసుకుని కూచుంటుంది.

ఊరికే నే కూర్చుంటే ఏ బాధా లేదు.

ఆమెది స్తబ్దంగా ఉండే స్వభావం కాదు.

"ఆ మహేశ్వర్లుని ఓ సారి ఇలా పిలు-" అంటుంది.

ఆ గోవర్ధనరావున్నాడే, వాడిని ఈ చేతుల్తో పెంచా-మొన్న వచ్చి చూడకుండాపోయాడు-మళ్ళీ వచ్చాడుట. ఇలా పిలు-" అంటుంది.

ఫ్యాక్టరీకట్టి లక్షలుగడిస్తూ చిన్న కార్లలో తిరుగుతున్న కామేశ్వర్రావుతో.-

"మీ అమ్మ ఎప్పుడూ వచ్చేది కాదా అంటూ వచ్చేది నా దగ్గరకు. వాడికు పెట్టేదాన్ని. ఇలా ఉన్నామూ—ఓ తల్లీ పిల్లల్లా ఉన్నాం-"-అనేది అమ్మన్న గారు.

ఆ మాటలో అవగింజంత అసత్యం లేదు. అయినా కామేశ్వర్రావు కనుబొమలు ముడుచుకునేవి.

ఏమైతేనేం ఇప్పుడు అమ్మన్న గారంటే ఎవరికీ లెక్కలేదు.

ఆవిడ పెద్దదౌతున్న కొద్దీ — చావంటే భయం ఎక్కువౌతూంది.

ఎవరొచ్చినా 'మళ్ళీ చూస్తానో లేదో' అని బావురుమంటూంది అమ్మన్న గారు.

ఆవిడకూ మనుమరాళ్ళకూ క్షణం పడదు. దానికి కారణం ఆవిడలో ఓ భావం గూడు కట్టుకుంది.

తనని అందరూ నిర్లక్ష్యం చేస్తున్నారు అందుకే మనుమరాళ్ళతో ఎప్పుడూ కీచులాటే.

ఎంత కీచులాడినా, వాళ్ళందరినీ తలో ఇంటివాళ్ళనీ చెయ్యాలని తొందరపడేది అమ్మన్న గారు.

అందుకనే కనిపించిన ప్రతి కుర్రాణ్ణీ కులగోత్రాలూ - చదువు సంధ్యలూ - ఆస్తిపాస్తులూ-వివరాలు అడుగుతుంది అమ్మన్న గారు. అయినా ఎవరూ లెక్కచెయ్యటం లేదు అమ్మన్న గారిని.

"నా ఆస్తే నా కుంటే—ఈ లంజకొన లాక్కొక్కరికీ-అయిదేసిరోజులు పెళ్ళి చేసేదాన్ని కాదూ?" అని స్వగతం చెప్పుకుంటూ కాలక్షేపం చేస్తోంది అంతటి అమ్మన్న గారు ఈ నాడు. ★




# 'అనాసిన్' లోని నాలుగు మందులతో మీ బాధా విముక్తిని పొందండి

'అనాసిన్' నాలుగు మందులయొక్క వైజ్ఞానిక మిశ్రమము. అది శరీరంలో మూల స్థానములందు తీవ్రమైన మిశ్రమచర్యను జరిపి, నొప్పి, తలనొప్పి, జలుబు, జ్వరం, పన్ను నొప్పి మరియు కండరాల నొప్పులనుండి శీఘ్రవిముక్తి కలిగించును




**అనాసిన్‌లో ఇవి ఉన్నవి**

1. క్వినైన్: అధికశక్తినిచ్చు మరియు జ్వరనివారణ మొదల్ల గుణాలకు ప్రఖ్యాతి గాంచినది. జ్వరాన్ని తగ్గించడంలో మిక్కిలి శక్తిగలది.
2. కఫీన్: [illegible] మరియు [illegible] తగిన ఔషధమని విరివిగా వాడబడుతున్నది.
3. ఫినాసిటిన్: తీవ్రమైన బాధా నివారణ జ్వరనివారణ యని ఖ్యాతిచెందినది.
4. అసిటైల్ సాలిసిలిక్ యాసిడ్: తలనొప్పి మరియు అలాంటి బాధలను పోగొట్టుటకు ఉపయుక్తమైనది.

ఈ నాలుగు మందులు సరిగ్గా వైద్యునియొక్క ఔషధయోగము ప్రకారం కలిపేయుట 'అనాసిన్' గుండెకు హాని కలిగించదు కడుపును అవకతవక చేయదు. నొప్పి, తల నొప్పి జలుబు పన్ను నొప్పి మరియు కండరాల నొప్పులనుండి శీఘ్రంగా సురక్షితమైన మరియు దీర్ఘమైన విముక్తి కొరకు ఎల్లప్పుడూ 'అనాసిన్'నే వాడండి.

లక్షలాది మందికి బాధావిముక్తిని కలిగించును